

# దోసకాయ పప్పు

## గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు






"పప్పురా పప్పు హాట్ హాట్ పప్పు కొత్తిమెర, కరివేపాకులతో ఘుమఘుమ లాడే పప్పు! దోసకాయ పప్పు ఎవరికి, ఎవరికి నీకే, పెద్దదానా!"

"దోసకాయ పప్పా అమ్మా! వేస్తావా! ఏమిటో, ఇస్స్!"

"అదేమిటే, గోడకతుక్కుపోయావేమిటి! పప్పు చూస్తే నీరసం వచ్చేసిందా?"

"ఏం చెప్పనే అమ్మా, పీత బాధ పీతది! నా బాధ నాది! పైవాళ్లు ఆర్చేదా తీర్చేదా! ఆ దోసగింజ చూడగానే నాకు ఆ షేపు క్వార్ట్జ్ వాచీ జ్ఞాపకమొచ్చేస్తోంది రోజూ మా ఫ్రెండు కాలేజీకి పెట్టుకొస్తుందే అమ్మా! సెంటర్ సెకండ్, పాయింటెడ్ హాండ్స్, రేడియం డయలూ, రోమన్ డిజిట్సూ, డే అండ్ డేటూ, స్టీలు ఫ్రేమున్నూ! చెయిన్ కూడా కత్తిలాంటి స్టీల్దేనే! ఇంపోర్టెడ్‌ది ఎంత బాగుంటుందో వాచీ! ముష్టి వెయ్యిపెట్టే ఒక్కటి, ఒక్కటరిచే ఒక్కటి — ఈ సంక్రాంతికి కొనుక్కోలేకపోతున్నానుగదా! ఎందుకే నాకీ బతుకు అమ్మా!"

"ఆఁ, ఏం సూకిరాలే నా తల్లీ! వెయ్యి రూపాయలు ముష్టివైపోయాయా! ఇంతోటి కాలేజీ చదువునాటికే ఇహ వాచీ అమరదనే వైరాగ్యం వచ్చేసిందా! పోనీ ఓ పని చెయ్యి ఓ అయిదునెల్లు తిండి మానెయ్! కొనుక్కోవచ్చు! ఇంతకీ పప్పు వెయ్యనా?"

"పోవే, మనసిప్పి నీతో ఏం చెప్పుకున్నా శాపనార్థాలే! ఏదో దోసగింజ చూడగానే జ్ఞాపకం వచ్చిందిగదాని చెప్పానుగానీ ఉఁ, ఉఁ ఇంత పుట్టెడు దుఃఖంలో నా మొహానికి పప్పొహకటి కూడానా!"

"వెయ్యాలో వద్దో చెప్పుముందర తర్వాత తీరిగ్గా మొదట్నించీ ఏడుద్దూగాని! వాచీట వాచీ?"

* * *

"నీకే చిన్నదానా, పప్పు!"

"ఆగాగు ఆగవే! మరీ అమ్మా దోసగింజ షేపులో ప్లాస్టిక్ బుట్ట అల్లితే ఎట్లా ఉంటుందే? బుట్టకి కింద చువ్వల ఫ్రేము కూడా ఉంటే ఇంకా స్ట్రాంగ్‌గా ఉంటుంది కదూ? మంచి ఫ్రేమొకటి కొనుక్కోవాలి డబ్బివ్వవే"

"నాన్నగారి నడుగు నాదగ్గరెక్కడుంది! పప్పు కావాలా వద్దా?"

"అసలమ్మా, నా కెప్పట్నుంచో ఆ షేపంటే ఇష్టమే మర్చిపోయానేవ్! అల్లికల్లో క్లాసులో నాకు ఫస్టు ప్రైజొచ్చింది తెల్సా! దోసగింజ షేపులోనే డిజైను అల్లాను"

"ఫస్టు ప్రైజా, సంతోషం!"

"అందుకే నా నోట్సులన్నీ అంచులు కట్ చేసి దోసగింజ షేపులోకి తెచ్చేసుకున్నాను పోస్టుకార్డును కూడా ఆ షేపుకు కట్‌చేసి మొన్న పోస్టులో పంపించానే అమ్మా దీపావళి గ్రీటింగ్సు సేఫ్‌గా వెళ్లిపోయింది, పేర్లపాడు మా ఫ్రెండు ఒకటే కంగ్రాట్స్ అనుకో!"

"మంచిపని చేసావ్ త్రిభుజాకారంగా కూడా కట్‌చెయ్యి చదువూ బాగా వస్తుంది కంగ్రాట్సూ వస్తాయి ట్రంకాల్స్‌లో! ఇప్పుడు పప్పు మాటేమిటి?"

"అవునేవ్, త్రిభుజాకారంగానూ, మధ్య ఖాళీతో కంకణం ఆకారంగా — అంటే చిల్లుకానీ ఆకారంగా - నూ కూడా కట్ చెయ్యొచ్చు గదే! నా కింతవరకూ తట్టనేలేదు చూసావా! ఎంత

తెలివిగలవాళ్లకైనా ఒక్కోసారి ఇటువంటివి తట్టవనుకుంటాను!''

''ఆఁ, ఆఁ నన్నుకూడా కట్ చెయ్యొచ్చు నీ తెలివి మండిపోను!''

* * *

''పెద్దాడా, దోసకాయ పప్పురా! నీ కిష్టమని చేసాను''

''గింజలు తియ్యకుండానే పప్పు చేసేసావా! అయ్యయ్యో, ఎంత పని చేసావమ్మా! దోస గింజలు ఎంత పవిత్రమైనవో నీకు తెలీదా? సృష్టమ్మా, సృష్టి! అండపిండ బ్రహ్మాండా వృతమైన ఈ సృష్టిలో గోళాలూ, గ్రహాలూ అన్నీ ఒకదానిచుట్టూ ఒకటి గిరగిరా గిరగిరా గిరగిరా తిరుగుతున్నాయంటే ఆ తిరిగే మార్గాలు — అనగా ఆర్బిట్లు — అన్నీ ఇంచుమించు ఈ దోసగింజ షేపులోనే ఉంటాయమ్మా అట్లా కోపంగా చూస్తావేంటి, ఒట్టు నిజం! ఎందుకంటే ఈ మహత్తర సత్యాన్ని కనుక్కొంది నేనుకాదు కెప్లర్! ఆ మార్గాల్ని ఎలిప్సులు— అంటే దీర్ఘవృత్తాలు — అంటారు ఒరే శిష్యా, దీర్ఘ వృత్తానికి ఎన్ని కేంద్రాలురా? మాట్టాడ్డు జిడ్డు వెధవ! తెడ్డు షేపు బుర్రెప్పుడూ ఆలోచిస్తూనే ఉంటుంది! పోన్లేవే అమ్మా, ఆ యాతనేదో నేనే పడతాన్లే!''

''తెలుగు డిగ్రీదాన్ని, ఈ సోది నా కెందుకురా! నీ లెక్కల పాండిత్యం నాకేమర్థమవుతుంది? పప్పు మాట చెప్పు వెయ్యనా వద్దా!''

''ఆగవే, నీ దొహ పిచ్చిగోల! ఏం, రెడీయేనా, అంతా వినండి! దీర్ఘవృత్తానికి రెండు కేంద్రాలు అరటావు కాగితం మీద అయిదంగుళాల దూరంలో రెండు గుండుసూదులు నిటారుగా గట్టిగా గుచ్చు ఏం, ఎనిమిదంగుళాల దారం తీసుకొని దాని కొసలు ఈ సూదులకి కట్టు దారం లూజుగా ఉంటుంది కదా! పెన్సిలు ములుకు కాగితంమీద ఆనేట్టు చూసుకుంటూ ఆ ములుకుతోనే దారాన్ని సాగదీయి ములుకు దగ్గర కోణం ఏర్పడుతుంది కదా! ఆ దారాన్ని ములుకుతో అట్లా కోణంలా లాగిపట్టి ఉంచుతూనే ఆ ములుకుని కాగితం మీద ఎడమకీ కుడికీ కదుపుతూ కాగితంమీద గీత గియ్యి అదే దీర్ఘవృత్తం! అసలు టైకో బ్రాహే అన్నవాడు గ్రహాలన్నీ పరిపూర్ణ లక్షణాలు కలిగి ఉన్నాయనీ, అవన్నీ సూర్యుడి చుట్టూ వృత్తాకారాల్లో తిరుగుతుంటాయనే అన్నాడు అంగారక గ్రహాన్ని పరిశోధించి పరిశోధించి ఆ వాదనంతా శుద్ధ తప్పని నిరూపించాడు కెప్లర్ చాలా గ్రహాలు ఇంచుమించు ఈ దీర్ఘవృత్తాల మార్గాల్లో తిరుగుతుంటాయన్నాడు అనంత విశ్వంలోంచి ఎక్కడ్నుంచో దూసుకువచ్చి సౌర కుటుంబంలో ప్రవేశించి మళ్లీపోయే గోళాలు పరావలయ మార్గాల్లో- అంటే ఇంచుమించు

# దోసకాయ పప్పు

అర్థ దీర్ఘవృత్త మార్గాల్లో—ప్రయాణిస్తాయని కూడా చెప్పాడు కెప్లర్ అసలు ఆరు అంశాలు క్షుణ్ణంగా పరిశీలిస్తేనేగాని ఒక గ్రహాన్ని గురించి పూర్తిగా గ్రహించినట్టు కాదుట! అన్నట్టు చంద్రుడిలో ఉన్న లేడిపిల్ల మచ్చ ఉందే అది మచ్చకాదేవ్! రాజమండ్రిలో ఉన్నప్పుడు కాలేజీ టెలిస్కోపులోంచి చూసానే అమ్మా! అక్కడి లోయలూ, పర్వతాలూ, బిలాలూ భలే కనిపించాయ్ నాకు ఆ బిలాలే మనకు మచ్చలాగా కనిపిస్తాయన్నమాట! అసలింతకీ దీర్ఘవృత్తం తాలూకు ఈ కేంద్రాల్ని కేంద్రాలనరు, ఈ దీర్ఘవృత్తం వృత్తమూకాదూ! దీని లక్షణాలే వేరు, వృత్తం లక్షణాలే వేరు! హాఁ హాఁ హాఁ హాఁ''

''ఈ గిన్నె కిందపెట్టి ముందరిప్పుడు ఆ దీర్ఘవృత్తం గియ్యమంటావా నన్ను, లేకపోతే ఒక్కసారి సూర్యుడి చుట్టూ ఓ రౌండు తిరిగి రమ్మంటావా? నీ లెక్కలు చెక్కలయిపోను! పప్పు కావాలో వద్దో చెప్పమంటే ప్రాణం తీస్తున్నావు కదరా!''

* * *

''నువ్వురా చిన్నాడా, ఏ మూడ్ లో ఉన్నావు?''

''ఊఁ''

''పప్పు!''

''ఊఁ''

''వెయ్యనా వద్దా?''

''ఏం పప్పు, దోస పప్పు కదూ! ఆలోచిస్తున్నా, ఆలోచిస్తున్నా! దోస దోస ఆఁ ఒచ్చిందే, ఒచ్చిందే!''

''ఎప్పుడూ నీకిదొకరోగం! తిండి మధ్యలో వస్తూంటుంది!''

''అబ్బబ్బ ఇంత శ్రేష్ఠ సుత్తి అయిపోయావేమే నువ్వీమధ్య పద్యమే, దోసమీద అమోఘమైన పద్యం! చెప్పనా

దోసమటం చెరింగియు ను
దుందుడుకొప్పగ పెంచినారమీ మీసము

ఆహా, కవిత్వమంటే తిరపతి వెంకటేశ్వర కవుల్దే కదే కవిత్వం అమ్మా! ద్రాక్షాపాకం!

## తాపత్రయం!

నేటి విద్యార్థులలో
చాలా మందికి —
మాతృభాషపై లేదు పెత్తనం
వేషానికి మాత్రం
లోటులేని తాపత్రయం!

—ఎన్.వి ఆర్. సత్యనారాయణమూర్తి

అన్నట్టు ఇంకో పద్యం ఉందేవ్, అసలు సిసలు దోసకాయ మీద పద్యం!

వేసవిని పప్పు చలువయు
కోసుక తినివేయవచ్చు కోరిక కల్గన్
భేషుగ పులుసులో నిముడును
దోసల అవల్లు తినని దొరయొక దొరయా?

ఎందుకే అట్లా కోపంగా చూస్తావ్! గజేంద్రమోక్షం పద్యానికి పేరడీ చెప్పానా? ఇది నా సొంతమేంకాదు ఎవరో కవీశ్వరుడిది అసలు ఈ సంక్రాంతి శుభసందర్భంలో నేమా ఒకటి చెప్పేస్తే ఎట్లా ఉంటుందంటావ్? చిన్నదేనే, అచ్చంగా దోసమీదే కూడా! ఆశుపద్యం ఊఁ ఊఁ ''

''నా కొళ్లు మండుతోంది బొచ్చె నెత్తిన బోర్లించిపోతా!''

''ఆగాగు, ఖంగారుపడకు! అన్ని దానాల్లోకీ ప్రధానమైంది నిదానం! చాదస్తం ఒదిలెయ్! ఒస్తోంది కంద కంద కందం కందపద్యం ఆఁ — వేసవిని పప్పు చలువయు — కోసుక తినివేయవచ్చు వడివడి పండున్ అయ్యయ్యో పాయె, పాయె యతి పాయె!— కోసుక తినివేయ వచ్చు ఉట్టిగ పండున్— హద్దీ కథ ఏం! భేషుగ పులుసులో ఇముడును— దోసల అవయిన లేని తావొక తావా ఛ ఛ బాగా పడలా! దోసల అవయినలేని తిండొక తిండా!... వెరీగుడ్, ఒచేసింది! అంతా వినండొహోయ్!

వేసవిని పప్పు చలువయు
కోసుక తినివేయవచ్చు ఉట్టిగ పండున్
భేషుగ పులుసులో ఇముడును
దోసల అవయిన లేని తిండొక తిండా!

ఒరే అన్నయ్యా, అక్కా చప్పట్లు కొట్టండ్రా! నేనే ఇంటి పెద్దల్నన్నుకొని తలా వో పాంటుపెట్టి మరీ చప్పట్లుకొట్టండి''

''కొడతా, నేను కొడతా ఈ గరిటతో ఈడ్చి కొడతా! వంటింట్లో అమ్మదగ్గరా మీ ప్రతాపాలు! పైగా నేను చాదస్తపుదాన్నా! మీ చదువులు సంతకెళ్ల?''

''ఏవండీ మీరయినా చెబుతారా, పప్పు కావాలో వద్దో?''

''చెబుతా, చెబుతా దోసకాయ పప్పన్నావు కదూ! ఆహా ఏం చెప్పాడండి తైత్తరీయోపనిషత్తులో దోసని గురించి! పొలంలో నేలమీద బాగా పండిపడున్న దోసపండును ఊహించుకోమన్నాడు ముచ్చిక నుంచి ఎవ్వరికీ చెప్పకుండా ఎప్పుడో ఆ పండుకాస్తా పుటుక్కున ఊడి ఊరుకుంటుంది గదా! అట్లాగే మానవుడు కూడా ఏ రోగమూ రొష్టూ లేకుండా ఈ సంసార బంధాలనించి అతి సులాగ్గా టుపుక్కున విడిపోయి భగవంతునిలో కలిసిపోవాల్ట అట్లాంటి గతికోసం మనం దేవుణ్ణి కోరుకోవాల్ట! అందుకు ఈ వయస్సునుంచే మనస్సును అదుపులో పెట్టుకోవాల్ట! ఎంత గొప్ప ప్రార్థనో విన్నావా?

# ఎవరెస్టు విజేత అయిన తొలి భారత వనిత బచేంద్రిపాల్

నేడు స్త్రీలు అనేక రంగాల్లో ముందంజ వేసి మగవాళ్ళకు దీటుగా నిలబడుతున్నారు. 'ముదితల్ నేర్వగ రాని విద్య గలదే ముద్దార నేర్పింపగన్' అన్నట్లు అబలలు చేయలేరు అనుకున్న పనులుకూడా సాధించి పేరు తెచ్చుకుంటున్నారు.

ప్రపంచంలోకెల్లా ఎత్తయిన ఎవరెస్టు శిఖరాన్ని ఇటీవల ఒక భారత మహిళ అధిరోహించారు. ఆ విధంగా ఎవరెస్టును అధిరోహించిన ప్రథమ భారత మహిళ ఉత్తరప్రదేశ్‌కు చెందిన కుమారి బచేంద్రిపాల్. ఈమె ఎవరెస్టును అధిరోహించిన ప్రపంచ మహిళలలో ఐదవ వారయ్యారు.

ఎవరెస్టును అధిరోహించిన ప్రథమ మహిళ జపాన్‌కు చెందిన జుంకో ధాబీ. ఈమె 1975 సం.లో ఎవరెస్టును అధిరోహించారు. తరువాత 1975 లోనే టిబెట్‌కు చెందిన పున్‌టాంగ్, 1978 లో పోలెండ్‌కు చెందిన వాండా రుక్జీవిట్జ్, 1979 లో జర్మన్‌కు చెందిన హన్నెలోర్ స్మిడ్జ్ మొదలైన మహిళలు, ఎవరెస్టును అధిరోహించారు. 28 సం. వయసుగల కుమారి బచేంద్రిపాల్ ఇప్పటివరకు ఎవరెస్టును అధిరోహించిన మహిళలందరిలోకీ చిన్నవారు కావడం విశేషం

బచేంద్రిపాల్ మరి ఇద్దరు పర్వతారోహకులతో కలిసి ఎవరెస్టును అధిరోహించారు వీరు మౌంటెనీరింగ్ ఇన్‌స్పెక్టర్ లాతూ దోర్జీ నేపాలీ షేర్పా సర్దార్ అంగ్‌దోర్జీ వీరు ముగ్గురూ సౌత్‌కోల్ కాంప్ నుండి బయలుదేరి మే 23 వ తేదీ మధ్యాహ్నం గం 1 07 ని లకు 8 848మీ ఎత్తున్న ఎవరెస్టు శిఖరాగ్రాన్ని చేరుకున్నారు. మరొక భారతీయ పర్వతారోహక బృందం సభ్యుడు ఇండో — టిబెట్ బార్డర్ పోలీస్



కమాండెంట్ ఫునాం పాల్జర్ కూడా 15 ని.ల తర్వాత శిఖరాగ్రాన్ని చేరుకున్నారు వీరు నేపాలీయులు సాగర మాత అని పిలువబడే ఎవరెస్టు శిఖరంపై 43 ని లు గడిపారు

కుమారి బచేంద్రిపాల్ ఉత్తర ప్రదేశ్‌లోని ఉత్తర కాశిలో ఆర్థిక శాస్త్రంలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు బచేంద్రిపాల్‌కు పర్వతారోహణ పట్ల ఆసక్తి మాత్రమే కాక అనుభవం కూడా వుంది 1981 సం లో నందాదేవి పర్వతాన్ని అధిరోహించిన కుమారి పాల్ హిమాలయాలలోని గరవాల్ కొండల శిఖరాన్ని కూడా అదిరోహించారు అంతేకాక 6 672 మీ ఎత్తైన గంగోత్రి శిఖరాన్ని 5819 మీ ఎత్తైన మౌంట్ రుధుగైరాను కూడా అధిరోహించారు

మూడవ భారత పర్వతారోహక బృందంలో సభ్యురాలైన బచేంద్రిపాల్ కొద్దిరోజుల క్రితమే అవలాంచి (హిమపాతం) ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు. భారత పర్వతారోహక బృందంలోని 20 మంది సభ్యుల్లో ఏడుగురు మహిళలు ఉన్నారు. వీరిలో ఎవరెస్టు శిఖరాగ్రాన్ని చేరుకున్న ఏకైక మహిళ కుమారి బచేంద్రిపాల్ మాత్రమే.

ఎయిర్ ఇండియాకు చెందిన రీటా గోంబు అనే ఎయిర్ హోస్టెస్ శిఖరాన్ని చేరుకోవడానికి కొద్దిదూరంలోనే ఆమె ఆక్సిజన్ సిలిండర్‌లో లోపం ఏర్పడడం వలన వెనుకకు రావలసి వచ్చింది. కొన్ని అవాంతరాల వల్ల బృందంలోని ఇరవై మందిలో ముగ్గురు మాత్రమే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించారు. ఈ విధంగా బచేంద్రిపాల్ ఎవరెస్టును అధిరోహించడానికి పరోక్షంగా కారకుడైన బృంద నాయకుడు కల్నల్ కుల్లర్ అభినందనీయుడు.

కుమారి బచేంద్రిపాల్ విజయానికి ప్రధాని, రాష్ట్రపతి ఇతర ప్రముఖులు అభినందనలు తెల్పారు పత్రికలన్నీ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించాయి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వారు ఆమెకు రూ 50 000 బహుమతిగా ప్రకటించారు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ బిరుదు నిచ్చి సత్కరించింది

ప్రపంచంలోనే ఎత్తైనదని పేరుపొందిన ఎవరెస్టును అధిరోహించి పురుషాధిక్యతకల మన దేశంలో ఆడవాళ్ళు అబలలు కారు అని నిరూపించి భారతీయ మహిళలకు గర్వకారణమైన కుమారి బచేంద్రిపాల్ అభినందనీయురాలు

— వెల్లంకి రమాదేవి

ఈ సంక్రాంతి వంటి పర్వదినాల్లో అటువంటి మంచి ముక్కలు జ్ఞాపకం చేస్తున్నావు గదా, దోసవప్ప వండి! సౌభాగ్యవతీ భవ!

పప్పు చాలా వద్దా?

చూడు అమ్మడూ వైరాగ్యమొచ్చిందనుక్!

ఓర్నాయనో వీళ్ళంతా కలిసి నన్ను ఎప్పుడొస్తే చేసేస్తున్నారు దేవుడో! నేనింక ఈ ఇంట్లో ఎట్లా బతికేదిరో తండ్రో! లేవండి ఏ కాశీయో రామేశ్వరమో పోదాం! అహహ! అక్కడకూడా మీరెందుకులెండి! వెధవఎడ అందరూ నాకు జ్ఞానబోధ చేసే వాళ్ళే! వాళ్ళ పిచ్చి నా కెక్కించే వాళ్ళే! చదువులు ముదిరితే వచ్చే కాబోలు! నేనెక్కడ భరించగలనమ్మో ఈ సామూహిక పిచ్చి! ఛి ఛి ఇదిగో ఈ గిన్నె ఇక్కడ పారేసా, నెచ్చుక్కాపోలున్నా తండ్రి పిల్లలూ తింటారో మానేస్తారో మీ ఇష్టం!

హుఁ నవ్వొకటి మనిషికి! ఈ మనిషిని చూసి కదూ ఈ గాడిదలు ఆడిస్తున్నారు నన్ను! విత్తొహాటెస్తే చెట్టొహాటొస్తుందా!

*  *  *

ఈ ముద్దుగుడుపులూ, శాస్త్రమీమాంసలూ సాహిత్య గర్చలూ నలుగురు ఒల్లూ భోజనాలకు కలిసినప్పుడే గదే! పప్పుగిన్నె ముందరే ఎక్కనపెట్టి నువ్వు కూడా ఏవో రెండు అలంకారాలు ఉచ్చరించంటే వాళ్ళ నోళ్ళు మూసేసేవాళ్ళు గదా! ఎల్లల స్థాయిలో వాళ్ళతో కలిసిపోయి గలగలా అల్లరి చేసెయ్యటం వాళ్ళ నవ్వుల్లో నవ్వు కలిపి పకపక లాడేయటం ఎర్లీ నథింగ్స్ మాట్లాడేయటం చాలా అవసరమే వెర్రిదానా! ఇందువల్ల ఆపేక్షలు పెరుగుతాయి ఎల్లల్లో ఒంటరితనం పోతుంది జనరేషన్ గాప్ అంటారే అది తగ్గుతుంది

ఇటువంటి అవకాశాలు ఎల్లలున్న దంపతులకి దేవుడిచ్చిన వరాలు! ఈ పండక్కి నలుగురూ ఇంట్లో ఉన్నారు పై ఏడాది ఎవరెక్కడో! రెక్కలొచ్చి ఏ పక్షిదోవన ఆ పక్షి ఎగిరిపోయాక ఇంట్లో ఈ వాతావరణం లేకపోయిందే అని వీలో నువ్వు కుమిలిపోతావు! ఎన్నో సంక్రాంతులు సాదాసీదాగనే వెళ్ళిపోతాయి వెనక్కి వెనక్కి జ్ఞాపకాల పొరల్లో కెళ్ళి ఆ రోజులే మధురమండీ అంటావు ఏమిటో పిచ్చిమాలోకం!'

అంటు, నేనే పిచ్చిదాన్నన్న మాట!

అహఁ హఁ లోకం కూడా పిచ్చిదనే అంటున్నా!

ఆఁ!

★